**తేదీ: ఆగస్ట్ 01, 2017**

**నగర్ సహకారి బ్యాంక్ లి., ఇటావా -**

**జరిమానా విధింపు**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47 (A)(1)(c) మరియు సెక్షన్ 46(4) క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, నగర్ సహకారి బ్యాంక్ లి., ఇటావా పై, ₹ 20, 000 (కేవలం ఇరవై వేల రూపాయిలు) నగదు జరిమానా విధించినది. KYC/AML పై రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు/నిర్దేశాలు, మరియు సెక్షన్ 26 A బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), నిబంధనలు అతిక్రమించినదుకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షో కాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చి, దానిపై మౌఖిక వినతులుకూడా చేసినది. ఈ విషయంలో నిజానిజాలు మరియు బ్యాంక్ సమర్పించిన జవాబు పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/312**